ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 226
బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## రాయలసీమకు సుజ్లాన్ భరోసా..

**రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన**

**రాయదుర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన**

**రూ.10,000 కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగం కొత్త ఊపు అందుకుంది. పవన విద్యుత్ రంగంలో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రఖ్యాత సుజ్లాన్ సంస్థ రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్న విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్లు మండలం, హులికెర గ్రామం వద్ద ఈ భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. మొత్తం 1,325 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ఈ పవన విద్యుత్ ప్రాజెక్టులను రాయదుర్గం, ఉరవకొండ, కల్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సుజ్లాన్ సంస్థ ▶2లో

## తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ ఎంతమందిని జైలుకు పంపించారో అందరికీ తెలుసు

**క్రిమినల్స్ అంటే అందరూ భయపడతారన్న అచ్చెన్నాయుడు**

**క్రిమినల్స్ రాజకీయ పార్టీ పెడితే ఎలా ఉంటుందో ఏపీలో చూస్తున్నామని వ్యాఖ్య**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

బలహీనవర్గాలను జగన్ బాధితులుగా మార్చేశారని మండిపాటు సమాజంలో క్రిమినల్స్‌కు అందరూ భయపడతారని, వారు చేసే పనులు సమాజానికి ఎంతో హానికరమని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అలాంటి నేర చరిత్ర కలిగిన వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి రాజకీయం చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.క్రిమినల్స్ తాము చేసిన తప్పులను ఇతరులపైకి తోసేసి, చివరికి తామే బాధితులుగా చిత్రీకరించుకునే ప్రయత్నం చేస్తారని మంత్రి మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ ఎంతమందిని జైలుకు పంపించారో ప్రజలందరికీ బాగా తెలుసని వ్యాఖ్యానించారు. అలాగే 2019లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రకృతి వనరులను విచ్చలవిడిగా దోచుకున్నారని ఆరోపించారు.బలహీన వర్గాలను అడ్డుపెట్టుకుని, వారి మెడపై కత్తి పెట్టి మరీ వేధింపులకు గురిచేశారని మంత్రి విమర్శించారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్ ఆర్థికంగా విపరీతంగా బలపడ్డారని, కానీ బలహీన వర్గాలను మాత్రం బాధితులుగా మార్చేశారని ధ్వజమెత్తారు. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసిన వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు వ్యవహారాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉండి రాష్ట్రానికి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అలాగే మాజీ మంత్రి జోగి రమేశ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ... "జోగి రమేశ్.. నీ కుటుంబ వ్యవహారంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు గానీ, మంత్రి లోకేశ్ కు ▶2లో



# 30 ఏళ్ల సంకల్పం సాకారం..

**ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం..**

**చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్**

**ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి**

**నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు ▶2లో

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులు నిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-దిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని ఫ్లైట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి ▶2లో

## రిజర్వేషన్ల అంతానికి మోదీ సర్కారు కుట్ర

**8.2 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను ప్రస్తావిస్తూ ఖర్గే ఆరోపణ**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 25)**

రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు ▶2లో

## మోదీ బోర్డు తెచ్చిన తంటా

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 25)**



గుజరాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేరుకు అడ్డు చెబుతారని ఊహించగలమా? కానీ అదే జరుగుతోంది. సూరత్‌లో నూతనంగా నిర్మించిన చేపల మార్కెట్‌కు నరేంద్ర మోదీ అని పేరుపెట్టడం వివాదాన్ని రేకెత్తించింది. 'శ్రీ నరేంద్ర మోదీ హోల్‌సేల్ ఫిష్ మార్కెట్' అనే బోర్డు రాసి, దానిపై ప్రధాని ఫొటోనూ ఒక చివర్లో ఉంచారు. సూరత్ నగరపాలక సంస్థ దీనిని నిర్మించింది. ఫక్తు శాకాహారి అయిన మోదీ పేరును చేపల మార్కెట్‌కు పెట్టడం ఎంతమాత్రం తగదని కొంతమంది స్థానిక వ్యాపారులు అభ్యంతరం వ్యక్తంచేశారు. మోదీ పేరు పెట్టాలనేది తమ సంఘం ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయమని 'సూరత్ చేపల వ్యాపారుల సంఘం' అధ్యక్షుడు కల్పేశ్ నవ్‌సారీవాలా తేల్చిచెప్పారు. మార్కెట్ నిర్మాణానికి కేంద్రం రూ.3 కోట్లు గ్రాంటు ఇచ్చిందని... అందుకు కృతజ్ఞతగా మోదీ పేరు పెట్టుకుంటున్నామని ఆయన సమర్థించుకున్నారు. దీంతో అధికారికంగా పేరేమి పెట్టాలన్నది ఇంకా నిర్ణయం కాలేదంటూ...సూరత్ కార్పొరేషన్ అధికారులు సర్దిచెబుతున్నారు.

## స్థానికంలో ఏకగ్రీవాలు జరిగితే ఎమ్మెల్యే టికెట్ ఉండదు: జగన్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

స్థానిక ఎన్నికల్లో బలమైన అభ్యర్థులనే నిలబెట్టాలని ఆ పార్టీ నేతలకు మాజీ సీఎం జగన్ సూచించారు. వైకాపా కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఇతర ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరిగితే ఆయా నియోజకవర్గ నేతలకు వచ్చే ఎన్నికల్లో టికెట్ ఉండదంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. "ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపాలని యోచిస్తోంది. మీ నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే తర్వాత ఎన్నికల్లో మీకు సీటు ఉండదు. ఆ నియోజకవర్గ నేత ఎమ్మెల్యే రేసులో ఉండరు" అని జగన్ వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే అందాలి

**ఇప్పటికే వేసిన పంటలకు నీరందించాలి**

**ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**

**వివిధ శాఖల అధికారులతో ఆర్టీజీఎస్‌లో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఆన్‌లైన్ సేవలు సులభతరం చేసేందుకు ఏఐ అసిస్టెంట్, డిజి వెరిఫై, డేటా లేక్, బ్లాక్‌చైన్ వంటి సాంకేతికతలను వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రజలు అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పనిలేకుండా సేవలు అందించాలని నిర్దేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి వివిధ శాఖల పనితీరు, పురోగతిపై సమీక్షలో ఆయన మాట్లాడారు. 'వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా అందిస్తున్న 1,204 సేవలకు సంబంధించి డేటా ఎంట్రీ సమాచారాన్ని మరింత సంక్షిప్తం చేయాలి. ▶2లో

## మొదటి పేజీ తరువాయి

# 30 ఏళ్ల సంకల్పం సాకారం..

తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు. ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. “దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది” అని ఆయన అభివర్ణించారు.

ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. “ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే ‘సీబీఎన్ అనే నేను’ సంకల్పం” అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ ‘నేను...’ అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాయలసీమకు సుజ్లాన్ భరోసా..

నూతనంగా ఏర్పాటు చేసిన ‘హ144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్’ను కూడా మంత్రి లోకేశ్ అధికారికంగా ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రాజెక్టుకు సంబంధించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హాలకుంది గ్రామంలో ఉన్న సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించి, అక్కడి విండ్ టర్బైన్‌పై తన సంతకం చేశారు.

ఈ సందర్భంగా సుజ్లాన్ ప్రతినిధులు ప్రాజెక్టు విశేషాలను మంత్రికి వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 1,700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో అతిపెద్ద విండ్ భాగస్వామిగా ఉన్న సుజ్లాన్, తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా మరో 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పవన విద్యుత్ ఉత్పత్తిలో ఏపీని కీలక కేంద్రంగా మార్చేందుకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కీలక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం), అమిలినేని సురేంద్రబాబు (కల్యాణదుర్గం), దగ్గుపాటి వెంకట ప్రసాద్ (అనంతపురం అర్బన్) పాల్గొన్నారు. సుజ్లాన్ గ్రూప్ తరఫున కో-ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వి.బి. రావు, ఇతర భాగస్వామ్య సంస్థలైన టాటా పవర్ ఎండీ సంజయ్ బంగా, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎమ్. కమలాకర బాబు, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ ఎంతమందిని జైలుకు పంపించారో అందరికీ తెలుసు

గానీ ఏం సంబంధం? మీలాంటి నీచ చరిత్ర చంద్రబాబుకు, లోకేశ్ కు లేదు. ముందు ఆ విషయాన్ని తెలుసుకోవాలి” అని హితవు పలికారు. 2014 నుంచి 2019 వరకు సాగిన తెలుగుదేశం పాలనే రాష్ట్రంలోని బీసీలకు నిజమైన స్వర్ణయుగమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రిజర్వేషన్ల అంతానికి మోదీ సర్కారు కుట్ర

భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి’ అని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ‘ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉంద’ని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..

దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది.

# ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే అందాలి

సర్టిఫికెట్స్ అప్‌లోడ్ చేసే పని లేకుండా డేటా ఇంటిగ్రేషన్ జరగాలి’ అని పేర్కొన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు సమృద్ధిగా నీరందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ‘ఇప్పటికీ సాగు మొదలుపెట్టని చోట వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి. రైతులకు ఎప్పటికప్పుడు క్రాప్ ఎలర్ట్స్ సందేశాలు పంపడంతో పాటు దానిపై తీసుకునే చర్యలను అధికారులు పర్యవేక్షించాలి. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి ’ అని పేర్కొన్నారు. కృష్ణా డెల్టాకు సెప్టెంబరు ఆఖరు వరకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు అందించగలమని అధికారులు వివరించారు. గత ఏడాది ఇదే సమయానికి 1,361 డెంగీ కేసులు నమోదైతే.. ఈ ఏడాది 401 కేసులే నమోదయ్యాయని తెలిపారు.

# మాతా శిశు సంరక్షణ సేవల పై జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 25)**
మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని మహదేవపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం మాతా శిశు సంరక్షణ సేవలపై తనిఖీ చేసింది. సచివాలయం పరిధిలో గర్భిణులు , బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై ఒంగోలు జిల్లా స్టాటికల్ ఆఫీసర్ పి ప్రసాద్, డిపిఎమ్‌యు కెవి సుబ్బలక్ష్మి, డిపిఎ పోలయ్య పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు అందుతున్న సేవలు గురించి, చిన్నపిల్లలకు వేసే వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం గురించి , వివరాలనుతెలుసుకోవడం , యుక్త వయసులో బాలికలకు రక్తహీనతకు సంబంధించి ఏ విధమైన సేవలు అందిస్తున్నారని పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు అందరికీ అందుబాటులో ఉండేటట్లు చూడాలని అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో మాచవరం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై నీరజ, హెల్త్ విజిటర్ ఎన్‌వి సుశీల, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, ఏ ఎన్‌ఎం వి శ్రీదేవి, ఎంఎల్‌హెచ్, పిసిహెచ్‌ఓ పి జ్యోత్స్న, ఆశా కార్యకర్తలు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# శివ జ్యోతి శిక్షణ ముగింపు కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 25)**
శివ జ్యోతి శిక్షణ కార్యక్రమంలో మంగళవారం కడవకుదురు హైస్కూల్ నందు జరిగిన ముగింపు కార్యక్రమంలో డిఆర్పిలు లింగ సమానత్వం డిజిటల్ ప్లాట్ ఫామ్ మరియు అసెస్మెంట్ ఎలా నమోదు చేయాలి అనే విషయాల పై ంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఆర్పిలు అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం అనేది అంగనవాడి సెంటర్స్ లో నుండి రూపు మాపాలని, పిల్లలను సమానంగా చూడాలని, తల్లిదండ్రులు కూడా సమానంగా చూసే భావన కల్పించాలని తెలియజేశారు. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో అంగన్వాడి టీచర్లు నేర్చుకునే విధానాలు ఉన్నాయిని తెలియాజేసారు. పిల్లలు ఒక ఆకర్షణయంగా ఎక్కువ ఆటపాటలతో విద్య ద్వారా నేర్పింటంతో వారు అంగన్వాడి సెంటర్లో తమ ఇల్లు అనే భావనను మంచి వాతావరణం ఉండేలా చూసుకోవాలని వివరించారు. అసెస్మెంట్ ద్వారా పిల్లల వచ్చినప్పుడు ఏ స్థాయిలో ఉన్నాడు మరల మూడు నెలల తర్వాత ఏ స్థాయిలో పరిపూర్ణంగా ఉన్నాడు, ఏ రకంగా అభివృద్ధి చెందుతున్నారు అనేది చూడాలని వివరించారు. అసెస్మెంట్ సంవత్సరంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి సంవత్సరానికి నాలుగు సార్లు తప్పకుండా అంచనా వేయాలని అవగాహన కల్పించారు. ఇ కార్యక్రమంలో డిఆర్పిలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం..
## పసికందుకు ప్రాణ భరోసా
## ఎమ్మెల్యే ఏలూరి చొరవతో
## సీఎంఆర్ఎఫ్ నుంచి
## రూ.1.23 లక్షల ఎల్‌వోసీ మంజూరు
## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి
## అండగా నిలిచిన ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఆగస్టు 25)**
అనుకోని అనారోగ్య సమస్యతో ఆసుపత్రి పాలైన పసికందుకు వైద్య ఖర్చులు భారంగా మారిన వేళ.. ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆపన్నహస్తం అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1,23,144 విలువైన ఎల్‌వోసీ చెక్కును మంజూరు చేయించి అండగా నిలిచారు. మార్టూరు వెంకాయమ్మ చర్చి బజార్ గ్రామ పంచాయతీ 19వ వార్డుకు చెందిన అవ్వరు హరిప్రసాద్--వనమా లక్ష్మీసుజిత దంపతులకు ఇటీవల కుమారుడు జన్మించాడు. అయితే అనుకున్న సమయానికి ముందుగానే ప్రసవం కావడంతో పసికందుకు ఛాతీ, శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తాయి. దీంతో వైద్యుల సూచన మేరకు బాబును గుంటూరులోని కిమ్స్ శిఖర ఆసుపత్రిలో చేర్పించారు.

**ప్రత్యేక వైద్యం.. ఆర్థిక భారం**

పసికందు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు ప్రత్యేక చికిత్స అందించాల్సి ఉంటుందని, కొంతకాలం ప్రత్యేక బాక్స్‌లో ఉంచి వైద్య పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని సూచించారు. దీంతో చికిత్సకు అయ్యే ఖర్చు రోజురోజుకూ పెరగడంతో నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంది. ఒకవైపు బిడ్డ ఆరోగ్యంపై ఆందోళన.. మరోవైపు వైద్య ఖర్చుల భారం కుటుంబాన్ని కలవరపెట్టింది. ఈ పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించి తమ పరిస్థితిని వివరించారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

**సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.1,23,144 సాయం**


ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఎల్‌వోసీ ద్వారా రూ.1,23,144 మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కష్టకాలంలో అండగా నిలిచి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**బిడ్డ ఆరోగ్యంగా కోలుకోవాలి**

ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని చేరువ చేయడంలో ఎమ్మెల్యే ఏలూరి చూపుతున్న చొరవకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం ఆగిపోకుండా.. పసికందు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# 27 నుండి శ్రీగిరి పవిత్రోత్సవాలు
## శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలను ఆగస్టు 27 నుండి 29 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, శ్రీ గిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారంగా పవిత్రోత్సవాలు జరుగుతాయని తెలిపారు. పవిత్రోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన, పంచాంగ పఠనం జరుగుతాయి. సాయంత్రం 6 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, చతుర్వేద పారాయణ, పంచ గవ్యారాధన, అకల్మష హోమం, రక్షాబంధనం, పంచగవ్యాధివాసం, క్షీరాధివాసం, జలాధివాసం, శయనాధివాసం కార్యక్రమాలను నిర్వహిస్తారు. 28వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం, 8 గంటలనుండి కుంభారాధన, నిత్య హోమం, 9 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, పవిత్రాల సమర్పణ, సాయంత్రం 6.30 లకు పంచసూక్త హోమం, పారమాత్మిక హోమం, అష్టాశీతి హోమం , రాత్రి 9 గంటలకు శ్రీవారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతాయి. 29వ తేదీ శనివారం ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన, విష్వక్సేన ఆరాధన, కుంభారాధన, సుదర్శనారాధన, సర్వ దైవత్య హోమం, సహస్రశీతి మంత్ర హోమం, 10 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం కుంభ నివేదనం, సర్వ దైవత్య హోమం, ప్రాయశ్చిత్త హోమం, ఉక్త హోమం , పూర్ణాహుతి, రక్షాబంధన విసర్జన ,ఆచార్య శేష వస్త్ర బహుమానం, బ్రహ్మ ఘోష, యజమాన ఆశీర్వచనం కార్యక్రమాలతో మూడు రోజుల పవిత్రోత్సవాలు ముగుస్తాయి. శ్రీవారి పవిత్రోత్సవాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి మానవత్వం
## చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 25)**
కనిగిరి మండలం అడ్డరోడ్డు గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన దుడ్డు చంద్రయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చంద్రయ్య కుటుంబానికి మట్టి కార్యక్రమం నిమిత్తం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎస్ఎల్ఎన్ హ్యాపీ హోమ్ అధినేత కత్తులపల్లి వెంకటేశ్వర రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్న కత్తులపల్లి వెంకటేశ్వర రెడ్డికి చంద్రయ్య కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గంగవరపు నాగిరెడ్డి, అట్లా అశోక్‌రెడ్డి, అట్లా మాలకొండారెడ్డి, బోయళ గురుస్వామిరెడ్డి, కాసు జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొని చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు.




ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

26.08.26 బుధవారం


# వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు

## అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్



**30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ ఎక్స్ వేదికగా తన భావాలను వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**
**ఈ నెల 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి**
**ప్రతి రైతు పొలానికి నీరు... ప్రతి యువకుడికి ఉపాధి...**
**ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలని సీబీఎన్ అనే నేను సంకల్పించినట్టు ఎక్స్ వేదికగా ప్రకటించిన ముఖ్యమంత్రి**
**ఇంటింటికి కుళాయి ద్వారా పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత సమస్య చూపిస్తామంటూ భరోసా**
**30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను జత చేస్తూ ట్వీట్ చేసిన సీఎం చంద్రబాబు**
**ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 25)**

ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సమస్యలను అధిగమించి భగీరథ ప్రయత్నంతో, గొప్ప సంకల్పంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరువు నేలకు కృష్ణమ్మ జలాలను అందించ బోతున్నాం. తీవ్ర కరువు ప్రాంతంగా, అత్యంత వెనుకబాటు తనంతో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలు మార్చేందుకు 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నేడు సాకారమైంది. ఉమ్మడి రాష్ట్రంలో నాడు ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాను. మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టును నా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాను. 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు రిలీజ్ చేయబో తున్నాం. ఈ చారిత్రక ఘట్టానికి ఈ నెల 31వ తేదీ మార్కాపురం జిల్లా వేదిక కాబోతోంది. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు... ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరును అలాగే లక్షలాది మందికి తాగునీటితో తరతరాలుగా కరువుతో పోరాడిన ప్రజలకు ఉపశమనం కల్పించడమే మా లక్ష్యం. దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ... వెలుగుల దండ అవుతుంది. వెలిగొండ జల విజయంతో కరువు ప్రాంతంలో కృష్ణమ్మతో జలహారతి ఇస్తున్నాం. నెర్రలు బారిన నేలను కృష్ణా జలాలతో తడపబోతున్నాం. 31వ తేదీ నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు... ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడుగుతుంది.

## 28న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 25)**

ఈ నెల 28న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. మంగళవారం టిడిపి నాయకులు ఎమ్మెల్యేలతో జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు గ్రోత్‌సెంటర్ వద్ద సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. హర్షిణి కాలేజీ విద్యార్థినులతో ఇంటరాక్షన్ అనంతరం చదలవాడలో కంది రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రాడిసన్ ఫైవ్‌స్టార్ హోటల్‌కు భూమిపూజ చేయనున్నారు. అనంతరం త్రోవ గుంట వద్ద ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల సందర్భంగా జిల్లా వెలుగుమూర్తుల విగ్రహాల (తరువాయి 4లో...)

## త్వరలో వెలుగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల సందర్భంగా మార్కాపురం పట్టణంలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 25)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గ కూటమి నేతల ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా కృతజ్ఞతగా మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి అల్లూరు పోలేరమ్మ దేవస్థానం వరకు మంగళవారం భారీ టాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో తరలివచ్చారు. మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమైన ట్రాక్టర్ల ర్యాలీ కాలేజీ రోడ్, దోర్నాల బస్టాండ్, అమ్మవారి శాల, గడియార స్తంభం సెంటర్, కంభం బస్టాండ్, కోర్టు సెంటర్, పుల సుబ్బయ్య కాలనీ మీదుగా శ్రీ అల్లూరు పోలేరమ్మ దేవస్థానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూటమినేతలు దేవస్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబునాయుడు (తరువాయి 4లో...)

### మండల రెవెన్యూ అధికారులు విధిగా రీ సర్వే పై

## వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు, సర్క్యులర్ పై అవగాహన కలిగి ఉండాలి

**రెవెన్యూ అధికారులకు కాన్ఫరెన్స్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలి**
**ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నూతన జీవోలు, సర్క్యులర్లపై హ్యాండ్ బుక్ ను తయారు చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పి రాజబాబు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 25)**

మంగళవారం ఉదయం అమరావతి నుంచి సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ టు గవర్నమెంట్ జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పి రాజబాబు క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె భూముల రీ సర్వే, పిజిఆర్ఎస్, 22 ఏ తదితర అంశముల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవోలు 444, 445, సర్క్యులర్ల పై మండల రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు. అదేవిధంగా రెవెన్యూ కాన్ఫరెన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో తిరిగి మండల రెవెన్యూ అధికారి లాగిన్స్‌లో (తరువాయి 4లో...)

## 31న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల



**భారీ బహిరంగ సభా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు**

**5 కి.మీ. పొలాల్లో పర్యటించి పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఉన్నతాధికారులు**

**ఫీడర్ కెనాల్, క్రషర్ గేట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**

## పేదలకు కార్పొరేట్ విద్య విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**ఒంగోలులో రూ.4 కోట్ల 40 లక్షలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మాణం**
**ఉత్తర్వులు జారీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డిఎస్ బీవీ స్వామి కృతజ్ఞతలు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 25)**

ఒంగోలులో రూ. 4 కోట్ల 40 లక్షలతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలు నిర్మాణం కోసం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంగళవారం

## కందుల విగ్నేష్‌రెడ్డికి ఘన సత్కారం

### గంధ మహెూత్సవంలో పాల్గొని అన్నదానం ప్రారంభించిన విగ్నేష్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)**

పొదిలి పట్టణంలోని పడమటిపాలెం దర్గా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గంధమహెూత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఆయన స్వయంగా కార్యకర్తలకు వడ్డించారు.





అనంతరం మసీద్ తోటలోని 4వ వార్డు కన్వీనర్ అల్లాబకాష్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి చేరుకుని వారు ఏర్పాటు చేసిన విందు స్వీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు కందుల విగ్నేష్‌రెడ్డి వార్డులో ఉన్న లోఓల్టేజి సమస్యను పరిష్కరించారు. తదనంతరం సాగర్ నీరు, బుగ్గచలం నీరు వేర్వేరుగా మూడు భాగాల్లో నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టారు. 24 ఇనుప విద్యుత్ స్తంభాలను మార్చి సిమెంటు స్తంభాలను మార్చి ఎలాంటి విద్యుత్ (తరువాయి 4లో...)

# 31న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 25)**

ఈ నెల 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయనున్న శుభసందర్భంగా దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభా స్థలాన్ని, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పార్కింగ్ స్థలాలకు సంబంధించిన సరైన ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా పొలాల గుండా సుమారు 5 కిలోమీటర్ల మేర పర్యటించారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న ఫీడర్ కెనాల్ పనులను, క్రషర్ గేట్ల బిగింపు ప్రక్రియను అత్యంత వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించిన వేదిక, వీఐపీ, సాధారణ ప్రజల గ్యాలరీలు, తాగునీరు, పారిశుధ్యం తదితర పనులను తక్షణమే ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు, వెలుగొండ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అబుతాలిం, తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ అధికారులు విధిగా రీ సర్వే పై వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు, సర్క్యులర్ పై అవగాహన కలిగి ఉండాలి



పిజిఆర్ఎస్ పెండింగ్ లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ నెల వరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తదనుగుణంగా ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భూముల రీ సర్వే, పిజిఆర్ఎస్ లలో వెనుకంజలో ఉన్న మండలాల రెవెన్యూ అధికారులపై, మరియు అలసత్వం వహించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. రీసెర్వే పూర్తి చేసిన గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాలు సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, పిజిఆర్ఎస్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## 28న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలి



ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు. పీవీఆర్ గ్రౌండ్స్‌లో డ్రింకింగ్ వాటర్ పైలాన్ ఆవిష్కరణ, 1,500 మంది పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, ఆధునీకరించిన పీడీసీసీ బ్యాంక్ ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. జీజీహెచ్‌కు మంజూరైన రూ.5 కోట్ల నిధులతో నిర్మించనున్న భవనానికి భూమిపూజ, అనంతరం మినీస్టేడియంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి లోకేశ్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. కార్యక్రమాల సమయాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## ప్రకాష్ నగర్, బాప్టిస్ట్ పాలెం ఏరియాలలో పర్యటించిన కమిషనర్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 25)**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ప్రకాష్ నగర్, బాప్టిస్ట్ పాలెం ఏరియాలలో కమిషనర్ రామ్మోహన్‌రావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని, అదే విధంగా కనీసం వాడుకోవటానికైనా కానీ నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కమిషనర్‌కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ ఏఈ, వాటర్ మాన్‌తో మాట్లాడి సమస్యను తొందరగా పరిష్కరించమని తెలిపారు.

## త్వరలో వెలుగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల సందర్భంగా మార్కాపురం పట్టణంలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ





నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కూటమినేతలు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ ట్రాక్టర్లు ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎన్నో ఏళ్ళు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసిన వెలుగొండ ప్రాజెక్టు చంద్రబాబునాయుడు దయతో తొలి దశ పూర్తయి నీటి విడుదల చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. అదేవిధంగా రేపు సాయంత్రం 4 గంటలకు శ్రీ అల్లూరు పోలేరమ్మ దేవస్థానం నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం వద్దకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో బైకులతో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ,యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## కందుల విగ్నేష్‌రెడ్డికి ఘన సత్కారం





అంతరాయం లేకుండా చర్యలు చేప్టటడంతో పాటు వీధి లైట్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి పొదిలి పడమటి పాలెంలో నిర్వహించిన గంధమహోత్సవంలో పాల్గొన్న ఆయన అనంతరం



4వ వార్డు కన్వీనర్ అల్లాబకాష్ ఇంటికి చేరుకుని ప్రజలనుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నేరవేర్చిన సందర్భంగా ఆయనను ఆ ప్రాంత వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్, పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు), టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, బూత్ కన్వీనర్ షేక్ అల్లాబకాష్, కమిటీ సభ్యులు జిలాని, ఖాశీం, ఖయూం, పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మసీద్ తోట యూత్ ముల్లా మాషుక్, ముల్లా అబ్బాస్, షేక్ నజీర్, షేక్ సలీం, మసీద్ తోట ముఖ్య నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## వెలిగొండ జలసిరులు- అభివృద్ధికి రెక్కలు

### అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్

ఈ జలంతో జీవం–జీవితం... సాగు....బాగు

పశ్చిమ ప్రకాశం ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి ఆ ఆకాంక్షను నెరవేర్చాం. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా చేసేందుకు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తున్నాం. నేషనల్ హైవేలు, పోర్టులతో

ఈ ప్రాంతానికి లాజిస్టిక్స్ లోటు లేకుండా చేస్తున్నాం. బెంగుళూరు–అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తున్నాం. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చి పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం. ప్రజల జీవితాలు మార్చాలి, వెనుకబాటును దూరం చేయాలనే గట్టి పట్టుదలతో శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు కృష్ణమ్మను తీసుకువస్తున్నాం. ప్రతి రైతు పొలానికి నీరు... ప్రతి యువకుడికి ఉపాధి... ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం. ప్రతి పౌరుడూ అనే నేను స్ఫూర్తితో పనిచేసి వ్యక్తిగత విజయాలు సాధిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాను.

## పేదలకు కార్పొరేట్ విద్య విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఒంగోలులోని యువ భవన్ స్థలంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ పేదల విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. 2014 - 19 లో టీడీపీ ప్రభుత్వం ఒంగోలులో యువ భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందన్నారు. నేడు ఆ సైట్ లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఒంగోలులో ఈ ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు స్కిల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే రూ. 100 కోట్లతో పలు భవనాలు నిర్మించినట్టు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఐఐటీ, నీట్, ఎక్సలెన్సీ సెంటర్లను ఈ నెలలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## ఐస్ క్రీముల వ్యాపారం ముసుగులో గంజాయి విక్రయం ఉత్తరప్రదేశ్ వ్యక్తి అరెస్ట్





**(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, ఆగస్టు 25)**

ప్రొద్దుటూరు పట్టణంలో ఐస్ క్రీముల వ్యాపారం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పింటు ఏ పింటు కుమార్ (33) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ప్రొద్దుటూరు ఏఎస్పీ యు విభు కృష్ణన్ తెలిపారు. యుపిలోని



కనౌజ్ జిల్లాకు చెందిన పింటు కుమార్ ప్రొద్దుటూరులోని ఈశ్వర్ రెడ్డి నగర్‌లో నివాసముంటూ ఐస్ క్రీములు అమ్ముకునేవాడు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని కొనుగోలు చేసి, స్థానికంగా ఉన్నవ్యసనపరులకు విక్రయించేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు రామేశ్వరంలోని ఆర్‌టిపిపి క్రాస్ రోడ్డు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు ప్రొద్దుటూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ టివి కొండారెడ్డి, ఎస్ఐ జి మధుసూదన్‌రెడ్డిలకు సమాచారం అందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి ఆకస్మిక దాడి చేసి, ఉదయం 8.15 గంటలకు ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి 1220 గ్రాముల గంజాయితో పాటు, చాక్లెట్ల రూపంలో ఉన్న 11 గంజాయి పాకెట్లు (60 గ్రాములు) మొత్తం 1,280 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.20,000 ఉంటుందని అధికారులు వెల్లడించారు. నిందితుడిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఊపిరి పోసిన ఎమ్మెల్యే సాంబన్న సాయం రూ.52,873 ఆపన్నహస్తం ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్ఓసీ మంజూరు



**(షణ్ముఖ వెలుగు, కారంచేడు, ఆగస్టు 25)**

అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆపన్నహస్తం అందించారు. కారంచేడు గ్రామానికి చెందిన 64 ఏళ్ల కుమ్మరి సంసోను గత మూడు నెలలుగా నిమ్ము (ఊపిరితిత్తుల సమస్య)తో బాధపడుతున్నారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో కుటుంబ సభ్యులు చీరాలలోని గోరంట్ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంసోనును పరీక్షించిన వైద్యులు ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నట్లు గుర్తించి, అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి ఉందని సూచించారు. అయితే శస్త్రచికిత్సకు అయ్యే వైద్య ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య చికిత్సకు రూ.52,873 విలువైన ఎల్ఓసీ చెక్కు మంజూరు చేయించారు. దీంతో శస్త్రచికిత్సకు ఆర్థిక భరోసా లభించడంతో సంసోను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే లక్ష్యంగా..

నిరుపేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నేతలు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపద సమయంలో అందిన ఆర్థిక సాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని సంసోను కుటుంబ సభ్యులు తెలిపారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

5 | 26.08.26 బుధవారం

## లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ పి వి రమణ బ్యాంకర్లకు సూచన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలలో లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి) పి.వి.రమణ బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. 2026 – 27 ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రుణాల మంజూరు విషయమై బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యం, ఈ దిశగా రుణాల పంపిణీపై ఈ సమావేశంలో ప్రధానంగా సమీక్షించారు. ఈ ఏడాది మొత్తం రూ.28,335 కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యం కాగా, మొదటి త్రైమాసికంలో రూ.8961 కోట్ల ( 31.63 శాతం )ను అర్హులకు ఇచ్చినట్లు ఎల్.డి.ఎం. రమేష్ వివరించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులకు రుణాల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. అర్హత కలిగిన పశుపోషకులు, మత్స్యకారులందరికీ కూడా కిసాన్ క్రెడిట్ కార్డులను ఇవ్వాలని చెప్పారు. పీఎంఎఫ్ఎంఈ రుణాలను కూడా సత్వరం అందేలా చూడాలన్నారు. వివిధ పథకాల కింద లబ్ధి దారుల ఖాతాలలో ప్రభుత్వాలు జమ చేస్తున్న నిధులను రుణాల రికవరీ పేరుతో బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆయన స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను అమలు చేస్తున్నాయని, బ్యాంకులు కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ ఎలమందరెడ్డి, నాబార్డ్ డిడిఎం రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ, మెప్మా పీడీ నారాయణ, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా హౌసింగ్ అధికారి శ్రీనివాస ప్రసాద్, రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్, ఉద్యానవన, చేనేత జౌళి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్ టెట్ ఉత్తీర్ణత మార్కులు తగ్గించాలి

### ఆపస్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

స్పెషల్ టెట్ నిర్వహణ,లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ విద్యాశాఖాధికారిని సి వి రేణుక ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రకాశంజిల్లా ద్వారా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సిహెచ్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఉత్తీర్ణత పొందవలసివచ్చిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా స్పెషల్ టెట్ నిర్వహిస్తామని తెలిపినదని స్పెషల్ టెట్ లూ ఉపాధ్యాయులుకు అవసరమైన ఉత్తీర్ణత శాతం, అదే సబ్జెక్ట్‌లో పరీక్ష ఆఫ్ లైన్‌లో పరీక్షలు, తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీసుకువెళ్లినప్పటికీ ప్రస్తుతం వెలువడిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో ఎటువంటి సానుకూల నిర్ణయం లేకపోవడం ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. టెట్ ఉత్తీర్ణత మార్కులు సామాజిక వర్గాల వారీగా కాకుండా అందరికీ సమానంగా 60గా నిర్ధారించాలి. స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయులు వ్రాయవలసిన టెట్ 2 ఏ పరీక్ష వారు బోధిస్తున్న సబ్జెక్టులో మాత్రమే నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం సి.టెట్ ఆఫ్ లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్లుగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ఈ స్పెషల్ టెట్ కూడా ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలి. పై అంశాలను పరిగణలోకి తీసుకొని స్పెషల్ టెర్ నోటిఫికేషన్ లో తగు మార్పులు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కే మల్లికార్జునరావు, జిల్లా బాధ్యులు బివిఎస్ గుణ ప్రసాద్, కే నరసింహ, పి రవిశంకర్, పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్జీనియా పొగాకు రైతులకు చంద్రబాబు వెన్నుపోటు

**రైతుల శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ వ్యాపారులకే పూర్తిస్థాయి వత్తాసు**

**సమీక్ష చేసిన ప్రతిసారి గణనీయంగా తగ్గిపోయిన పొగాకు ధరలు**

**ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తున్న కార్పొరేట్లకు**

**ఎకరా 99 పైసలకే ఇవ్వడం అవసరమా**

**రైతాంగం పై ప్రభుత్వ తీరుకు నిరసనగా**

**సెప్టెంబర్ 7న విజయవాడలో నిరసన**

**జయప్రదం చేయాలంటూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

రాష్ట్రంలో వర్జీనియా పొగాకు రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ధ్వజమెత్తారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రోజు రోజుకు గణనయంగా ధరలు పడిపోతున్న వర్జీనియా పొగాకు వేలం తీరుపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, వడ్డే హనుమారెడ్డి, పమిడి వెంకట్రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఈ ఏడాది మే 18వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఆచార్య రంగా భవన్ లో సదస్సు నిర్వహించినట్లు, అందులో ధరల పతనం అంచనాకు వచ్చి, ఉత్పత్తి ఖర్చులతో కూడినటువంటి ఎంతో కొంత ఆదాయం తిరిగి రైతులకు రావాలనే ఉద్దేశంతో కిలోకు సరాసరిన రూ. 250 రావాలని నిర్ణయించి, హా మేరకు రాష్ట్ర మంత్రులకు, పొగాకు బోర్డు అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఇందుకు 15 రోజుల వ్యవధి పట్టిందన్నారు. అయితే తర్వాత 15 రోజులు కూడా ఎటువంటి మార్పు లేని కారణంగా జూన్ 19వ తేదీ లోపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రూ.1000 కోట్లు నిధులు ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పొగాకును కొనుగోలు చేయడం ద్వారా పొగాకు ధరలు స్థిరంగా ఉంటాయని, లేనిపక్షంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందన్నారు. అయితే అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి పొగాకు వ్యాపారులు చేత అన్ని రకాల పొగాకును కిలో కు రూ. 200 కు తక్కువ కాకుండా కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదంటూ ఉపశమనం, కొంత ఆశ కలిగించే మాటలను ముఖ్యమంత్రి మాట్లాడాలని పేర్కొన్నారు. అయితే పొగాకు వ్యాపారులు ముఖ్యమంత్రి ఆదేశాలను ఎక్కడ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీంతో తిరిగి జులై 8వ తేదీన ముఖ్యమంత్రి పాత ప్రకటననే తిరిగి ప్రకటన చేశారన్నారు. అయినప్పటికీ కార్పొరేట్ పొగాకు వ్యాపారులు కించిత్తు కూడా ముఖ్యమంత్రి ఆదేశాలను ఖాతరు చేయలేదన్నారు. దీనిని గుర్తించిన సంయుక్త కిసాన్ మోర్చా, రైతులకు అండగా జులై 28వ తేదీ లోపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ. వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేసి, ప్రోత్సారంగ సంస్థ ల ఏరా పొగాకు ను కొనుగోలు చేయించకపోతే జాతీయ రహదారుల దిగ్బంధనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించింది అన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జూన్ 18, జులై 8 నాటి మాటలను మరిచి కొత్త రాగం అందుకున్నారన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను పర్యవేక్షించే ధ్యేయంగా బ్రైట్ పొగాకును కిలోకు రూ. 230, మీడియం ట్రేడ్ పొగాకును కిలోకు రూ. 190, ఆఫ్ స్టైల్ పొగాకును కిలోకు రూ. 130, లో గ్రేడ్ పొగాకు కిలోకు రూ. 110 అంటూ కార్పొరేట్ దోపిడీని బలపరిచే విధంగా, రైతాంగానికి తీవ్ర నష్టదాయకమైన నిర్ణయాన్ని ప్రకటించారన్నారు. జూన్ 18వ తేదీన కిలో కు సరాసరి ధర రూ. ల్, 226, జులై 8వ తేదీన సరాసరి ధర రూ. 206, జులై 28వ తేదీన సరాసరి ధర రూ. 202, ఉందన్నారు. ముఖ్యమంత్రి సమీక్షలు చేసిన 40 రోజుల వ్యవధిలో కిలోకు సరాసరిన రూ. 26 ధర తగ్గిందన్నారు. ఈ విధంగా ధరలు తగ్గించిన కార్పొరేట్ వ్యాపారులపై కోపం తెచ్చుకోవాల్సిన ముఖ్యమంత్రి కి అందుకు విరుద్ధంగా వారికి ఊడిగం చేసే విధంగా ముఖ్యమంత్రి ప్రవర్తించడం వెనుక ఉన్న మర్మమేమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఏమి చేతులు మారాయో చెప్పాలన్నారు. ఈ చిదంబర రహస్యాన్ని ప్రజలందరికీ చెప్పాల్సిన బాధ్యత ముఖ్య మంత్రిపై ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ధరలు పతనం ఆగకపోగా ఇంకా కొనసాగి రైతాంగ ఆత్మహత్యలకు ప్రేరేపించేలా కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు ఏ పంట పండించిన మద్దతు ధర ఇవ్వాలని కోరితే, ఈ పంటలు ఎందుకు వేశారు, డిమాండ్ ఉండే పంటలు వేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏ పంటకు డిమాండ్ ఉందో, రాష్ట్ర ప్రభుత్వం గానీ, వ్యవసాయ శాఖ గాని ఎక్కడ చెప్పిన దాఖలాలు లేవన్నారు. పైగా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోగా, ఈ పంట ఎందుకు ఇంత ఎక్కువగా పండించాలని బుకాయించటం చంద్రబాబుకే చెల్లిందని విమర్శించారు. మొక్కజొన్నల విషయంలో, శనగల విషయంలో, ప్రత్తి విషయంలో, జామాయిల్ సుబాబుల్ విషయంలో, మిర్చి విషయంలో, ఇప్పుడేమో వర్జీనియ పొగాకు విషయంలో ఇదే మాట తీరును ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ వ్యాపారుల అనుకూల ధోరణితో వ్యాపారస్తుల దోపిడీకి మేము అడ్డు రాము, రైతుల చావు వాళ్లే చావాలి అన్న తీరుగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులకు ఎకరా 99 పైసలు చొప్పున వేల ఎకరాలు భూములను ప్రభుత్వం కట్టబెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వర్జీనియా పొగాకు రైతులకు చేస్తున్న ద్రోహానికి నిరసనగా సెప్టెంబర్ 7వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిరసన సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రంలోని వర్జీనియా పొగాకు, మొక్కజొన్న, మిర్చి, శనగ, సుబాబుల్ జామాయిల్, పత్తి అన్ని రకాల పంటల రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిలభారత రైతు కూలీ సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి కోడూరి హనుమంతరావు, విప్లవ రైతు సంఘం జిల్లా కన్వీనర్ భీమవరపు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడూరి నాంచార్లు, తదితరులు పాల్గొన్నారు.



## గడువు తీరిన ఆహారం పై కొరడా..

## ఆర్టీసీ బస్టాండ్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

**ఎక్స్పైరీ డేట్ ఫుడ్, నాణ్యత లేని ఫుడ్డులను సీజ్**

**ఎఫ్ఎస్ఎస్ఏ అనుమతి లేని షాపులకు నోటీసులు**

**అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఫుడ్ సేఫ్టీ అధికారి శివతేజ**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ లోని షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. గడువు తీరిన ఆహారాన్ని, నాణ్యతలేని ఆహారాన్ని, సీజ్ చేశారు. అంతేకాకుండా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేని షాపులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి శివతేజ మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆదేశాల మేరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ లోని షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చాలా వరకు షాపులకు ఎటువంటి లైసెన్సులు లేవని ఆ షాపులన్నిటికీ నోటీసులు జారీ చేశామని, వారి వెంటనే లైసెన్సులు పొందాలని, లేనిపక్షంలో షాపులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. లేబుళ్లు లేని ఫుడ్ ప్రొడక్ట్స్, నాణ్యతలేని ఫుడ్ ప్రొడక్ట్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఫుడ్ కలరు ఎక్కువగా వాడవద్దని, అనుమతించిన వరకే ఫుడ్డులో కలర్ కలపాలని సూచించారు. ఎమ్మార్పీ కన్నా ఒక రూపాయి అధికానికి అమ్మిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.







## ప్రతిభ కలిగిన విద్యార్థులకు బయోస్టాడ్ కంపెనీ తరుపున బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్ లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 25)

మండలం ఏనుగులదిన్నెపాడు గ్రామం ఉన్నత పాఠశాలలో బయోస్టాడ్ కంపెనీ తరుపున పదవ తరగతి ప్రతిభ కలిగిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3000లు చొప్పున బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌లు అందజేసారు. కంపెనీ సేల్స్ మేనేజర్ ఏరువ ప్రతాపరెడ్డి విద్యార్థులకు నగదుకు సంబంధించిన చెక్కులు అందజేసారు. అనంతరం గ్రామంలోని ఉత్తమ రైతులను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బలుసుపాటి లూధియా నాగరాజు, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎడుకొండలు, బయోస్టాడ్ కంపెనీ మేనేజర్ ఏరువ ప్రతాపరెడ్డి, డిస్ట్రిబ్యూటర్లు జి రమేష్, చిమట గాలయ్య , జిల్లేల సత్యంరెడ్డి, కంపెనీ సిబ్బంది వెంకట రామయ్య, బలుసుపాటి రమేష్, పాఠశాల సిబ్బంది, గ్రామ రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించాలి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 25)
మంగళవారం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ రక్షణ పథకంపై ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి రోడ్డు ప్రమాద బాధితుల ఆసుపత్రి మరియు స్థిర చికిత్స పథకానికి సంబంధించిన అవగాహన అందరికీ ఉండాలని, ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకి ఎలాంటి పోలీస్ విచారణలు లేదా లీగల్ ఫార్మాలిటీలతో సంబంధం లేకుండా వైద్యులు తక్షణమే ఉచిత ప్రథమ చికిత్సతో పాటు, గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు ఉచిత అత్యవసర వైద్యం అందిస్తారని, ప్రమాదం జరిగిన తేదీ నుండి గరిష్టంగా 7 రోజుల వరకు ఆసుపత్రి అత్యవసర చికిత్స పూర్తిగా ఉచితమని, ఇది అన్ని ఎంపానెల్డ్ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో కూడా అందుబాటులో ఉంటుందని, మారిన జీవన శైలి, పెరిగిన వాహనాల వాడుక, రవాణా రద్దీ కారణంగా రోడ్లు మరియు జాతీయ రహదారుల వెంట రోడ్డు ప్రమాద ఘటనలు ఎక్కువైనాయని, కావున ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మానవత్వంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ లైన 108 (అత్యవసర అంబులెన్స్ సేవలు) మరియు 112 (జాతీయ అత్యవసర సహాయ కేంద్రం) కు డయల్ చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడడంలో తమ వంతు సహాయం చేయాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై ఎటువంటి పోలీస్ లేదా లీగల్ విచారణలు ఉండవని, యాక్సిడెంట్ జరిగిన తర్వాత మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటామని, ఈ గోల్డెన్ అవర్‌లోనే ప్రతి ఒక్కరు స్పందించి నిండు ప్రాణాలను కాపాడడంలో మానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలేరు సుబ్బయ్య, షేక్ బాజీ, హుస్సేన్, వైద్యశాల రోగులు, స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ్ ఫ్రెండ్స్ క్లబ్ వారి సహాకంతో వైభవంగా శ్రీకృష్ణాష్టమని వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీకృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. మంగళవారం గోపాల్



నగరంలోని కళ్యాణ మండపంలో సమావేశ నిర్వహించారు. గత 10 సంవత్సరాల నుంచి శ్రీకృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ కార్యక్రమలు 3 రోజులు మాత్రమే నిర్వహించామని, ఈ ఏడాది మరో రోజు కలిపి 4 రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 4వ తేదీ ఏనుగు చెట్టు వద్ద నుండి గోపాల్ నగరం మరాఠీ పాలెం మీదుగా కృష్ణుడి నగరోత్సవం ఉంటుందని, 5వ తారీకు ఒంగోలు భాగ్యనగర్ లోని బొమ్మరిల్లు అనాధ పిల్లలకు అక్కడ కేక్ కటింగ్. భోజనం ఏర్పాటు, కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుని ప్రతిమలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 6వ తారీకు మహిళలకు ముగ్గులు పోటీలు, 7వ తేదీ గవర్నమెంట్ స్కూల్‌లో చదివే 10వ క్లాస్ పిల్లలకు నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్. జామెట్రీ బాక్స్, కృష్ణాష్టమి సందర్భంగా వాళ్లకి బహుకరిస్తాము. అలాగే అర్హులైన పేదవారికి సారీస్, ముగ్గులు పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి గ్రైండర్ రెండో బహుమతి మిక్సీ మూడో బహుమతి కుక్కర్ బహుమతులుగా అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం ప్రజలందరికీ అన్న సంతర్పణ కార్యక్రమం మరియు గౌరవ పెద్దలకు సత్కారం జరుగుతుందని శ్రీ కృష్ణ యాదవ ప్రిన్స్ క్లబ్ నాయకులు తెలియజేశారు. యాదవ్ నాయకులందరూ వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొట్ల సుబ్బారావు, కార్యనిర్వహకులు కుట్టు బోయిన కోటి యాదవ్, తుమ్మకూరి హనుమంతరావు యాదవ్, నరాల కృష్ణ యాదవ్, కుట్టు బోయిన సురేష్ యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, కుట్టు బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ (చిన్న), చింతం కోటయ్య యాదవ్, రావులపల్లి శ్రీధర్ యాదవ్, రేగలగడ్డ వెంకటేష్ యాదవ్, పెరుగు సురేష్ యాదవ్, మిరియం శ్రీనివాసులు యాదవ్, పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాడు నుండి 44 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్






(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 25)
పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 44 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో పాటు, కేసీ కెనాల్ ఆయకట్టుకు వెంటనే నీటిని అందించాలని సిపిఐ వైఎస్సార్ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కడప జిల్లా సమితిల ఆధ్వర్యంలో మైదుకూరులోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి రాయల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం రాయల్ సర్కిల్ వద్ద నిరసన ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాలి చంద్ర మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 876 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికీ, రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం తాత్సారం చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. శ్రీశైలంలో 854 అడుగుల నీటిమట్టం ఉంటేనే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని వదిలే అవకాశం ఉంటుందని, అలాంటిది విద్యుత్ ఉత్పత్తి పేరుతో తెలంగాణ వైపు జలాశయాన్ని ఖాళీ చేస్తే రాయలసీమకు నీరు ఎలా వస్తుందని నిలదీశారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాడు నుండి కేవలం 8,000 క్యూసెక్కులు మాత్రమే వదులుతున్నారని, ఇదే పరిస్థితి ఉంటే 40 రోజుల వరద కాలంలో కేవలం 20 టీఎంసీలు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ పోతిరెడ్డిపాడు కింద ఉన్న ప్రాజెక్టులకు 138 టీఎంసీల నీరు అవసరమని తెలిపారు. తక్షణమే 44 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని విడుదల చేసి, 10 టీఎంసీల నికర జలాలు కలిగిన కేసీ కెనాల్ రైతులకు నీటిని అందించి ఆదుకోవాలన్నారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నీటిమట్టం నుంచే ?టిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. 60 శాతం పూర్తయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని రాజకీయాలకు అతీతంగా త్వరితగతిన పూర్తి చేయాలని, పంట కాలువల పనులను పూర్తి చేసి రైతులకు నీరు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి. సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శ్రీరాములు, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ షావలి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ, రైతు, అనుబంధ సంఘాల నాయకులు పి సుబ్బరాయుడు, వీరశేఖర్, మస్తాన్, పివి రమణ, ఏవి శివరాం, డి సుబ్బరాయుడు, బివి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# యువశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నార్కోటిక్స్, గంజాయి వంటి వాటి వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలు పై అవగాహన

### జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకై అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

### కలెక్టర్ రాజాబాబు

### జిల్లాలో 147.65 కేజీల గాంజాను నిర్వీర్యం చేయడం జరిగింది

### జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఆయేషా బేగం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకై కలిసి పనిచేసి 100% నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని విసీ హాలు నుండి జిల్లా అధికారులతో ఎన్‌సిఓఆర్‌డి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నుండి ప్రభుత్వ పాఠశాలలలో యువశక్తి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో మాదగద్రవ్యాలు వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 100% మాదక ద్రవ్యాలును నిరోధించే విధంగా కలిసికట్టుగా అన్ని శాఖలు పనిచేయాలని. గత సమావేశంలో జరిగిన తీర్మానాల దృష్ట్యా తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని శాఖలు సంయుక్తంగా పనిచేస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా మైన్స్ అండ్ జియాలజీ, వైద్య ఆరోగ్యశాఖ, అటవీ శాఖ, ప్రభుత్వ కళాశాల, ఈగల్ టీములు బాగా పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి వాటిని నిరోధించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా హాట్ స్పాట్ లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా జైలులో ఉన్న ఖైదీల పరిస్థితులను, వారికి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం నిషేదించడానికి అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. మాదకద్రవ్యాలు వినియోగం అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి తరచూ అక్కడ పర్యటిస్తూ వాటిని నిషేధించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఎన్‌సీవోఆర్‌డీ నోడల్ అధికారి ఆయేషా బేగం మాట్లాడుతూ జిల్లాలో 37 కేసుల ద్వారా 147.65 కేజీల గాంజాను నిర్వీర్యం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. 322 గాంజా ప్యాకెట్లను మరియు 510 గాంజా మిక్స్ చాక్లెట్లను పట్టుకోవడం వాటి నిర్మూలించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆగస్టు 15 తారీకున నిర్వహించిన శకటాల ప్రదర్శనలు ప్రత్యేకంగా నషాముక్తి భారత్ అభియాన్ శకటాన్ని కూడా ప్రదర్శించడం జరిగింది అన్నారు. జిల్లాలో డిస్టిక్ డిస్పోజల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, ఆగస్టు 25)
విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటేనే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని జిల్లా వైద్య విద్య అధికారి బి. కృష్ణారెడ్డి అన్నారు. కారంచేడు మండలం కుంకల మద్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తొమ్మిది పది తరగతులు చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఎల్ నినో ప్రభావం నుంచి బయటపడి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాలు వివరించారు. సమావేశంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు కె పిచ్చయ్య, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వివాహ వేడుక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, ఆగస్టు 25)
వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సోమినేని తిరుమలరావు, పద్మ కుమార్తె లావణ్య–మహేష్ బాబు వివాహం ఇటీవల తిరుమలలో జరిగింది. ఒంగోలు సమీపంలోని ముక్తినూతలపాడు గ్రామంలో మంగళవారం జరిగిన రిసెప్షన్ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుక కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం సహా అనేకమంది పార్టీ నేతలు, వధూవరులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఒంగోలు పర్యటన

### ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యాలయ నూతన భవన నిర్మాణ పనుల పర్యవేక్షణ



(షణ్ముఖ వెలుగు,ఒంగోలు, ఆగస్టు 25)
ఆగస్టు 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ,విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకాశం జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా వారి పర్యటన ఏర్పాట్లను ముందుగా పరిశీలించేందుకు జోనల్ కో–ఆర్డినేటర్ గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఒంగోలు పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో చర్చించడం జరిగింది. అనంతరం ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుని, సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌ని కలసి నియోజకవర్గాలలో చేస్తున్న ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాలకు సంబంధించిన ప్రదేశాలను జోనల్ కోఆర్డినేటర్ , జిల్లా పార్టీ అధ్యక్షులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై నాయకులతో వారు చర్చించారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ నూతన భవన నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో, జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీతో కలసి మద్దిపాటి వెంకట రాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు షేక్ ఆరిఫా, కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి అంకరాజు, కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, మండపల్లి శ్రీనివాసరావు, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదుల సహకారం అవసరం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరుపక్షాల సమ్మతితో త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా సంబంధిత కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని న్యాయవాదులను కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా న్యాయస్థానాలపై పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చావలి రమేష్ బాబు, మహిళా ప్రతినిధులు ఎం సుకన్య ఆరిగ శ్రీలక్ష్మి తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## చాపాడు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ప్రజలకు ఎస్ఐ చిన్న పెద్దయ్య అవగాహన, సూచనలు





(షణ్ముఖ వెలుగు, చాపాడు, ఆగస్టు 25)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకతతో నిర్వహించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కడప జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథన్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ సూచనల మేరకు చాపాడు మండల పరిధిలోని ఖదర్‌పల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, స్థానికులతో క్షేత్రస్థాయిలో సమావేశమై ఎన్నికల వాతావరణం, గ్రామంలోని పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమైనవని, ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై హెచ్చరించారు. ఫ్యాక్షన్, పాత కక్షలు లేదా రాజకీయ ప్రలోభాలకు తావులేకుండా గ్రామాల్లో సామరస్యపూర్వక వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో సజావుగా, భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా ఎస్పీ నచికేత్ విశ్వనాథన్ సూచనల మేరకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు.

# ఆడిటోరియం కార్పొరేట్లకు అప్పగించొద్దు కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**పింఛన్, బస్, రైల్వే పాస్, నివేశిత స్థలాలు ఇవ్వాలి**

**ఏపీ ప్రజానాట్యమండలి నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ఒంగోలు మునిసిపల్ ఆడిటోరియంను కార్పొరేట్ శక్తులకు అప్పగించోద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మార్పు రావాలి, మార్పు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా కళాకారుల జీవన శైలి, కళా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలులో గత 80 సంవత్సరాలు కాలంగా పాత రోటరీ క్లబ్ వారు దానం చేసిన మున్సిపల్ ఓపెన్ థియేటర్ లో గతంలో కళాకారులు, కళా ప్రదర్శన ఇచ్చేవారన్నారు. అయితే ప్రస్తుత పాలకులు దానిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజా కళాకారులకు, జానపద కళాకారులకు, పద్య కళాకారులకు, నాటక, సినీ రంగాలలో ఎంతో ఉత్తమమైన అత్యుత్తమ కళాకారులను అందించిన ప్రకాశం జిల్లా కేంద్రంలో కళాకారులు తమ ప్రదర్శన ఇచ్చేందుకు ఆడిటోరియం లేకపోవడం



శోచనీయమన్నారు. గతంలో ఉన్న ఆడిటోరియం అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 750 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏకంగా ఆడిటోరియంనే కనుమరుగు చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఆడిటోరియం చుట్టూ ఉన్న స్థలాలలో షాపులు నిర్మించి వాటిని అద్దెకి ఇవ్వటం ద్వారా నెలకు దాదాపుగా రూ. ఏడు నుండి ఎనిమిది లక్షల వరకు అద్దె వసూలు అవుతుందని, అంతేకాకుండా ప్రదర్శన ద్వారా వచ్చే ఆదాయంతో మెయింటెనెన్స్ పోగా రాష్ట్ర ప్రభుత్వానికి బాగానే ఆదాయం వస్తుందన్నారు. అంతేకాకుండా ఆడియో స్టేడియం ద్వారా కళాకారులలో ఉత్సాహం పెరుగుతుందని, ప్రజలలో సుజనాత్మక పెంచేందుకు వారు వేసే కళారూపాలు ఎంతో దోహదం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు కన్నంత ఖాళీ భూములు కబ్జా చేయటం, కుదరకపోతే కార్పొరేట్ శక్తులకు లీజుకు ఇవ్వటం పైనే దృష్టి ఉందన్నాడు. అందుకే రిలయన్స్ కంపెనీకి దాదాపుగా రూ. 250 కోట్ల విలువచేసే ఆడిటోరియం భూమిని అప్పగించేందుకు సిద్ధమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడిటోరియం భూములను రిలయన్స్ కంపెనీకే కాదు, ఏ ప్రైవేట్ కంపెనీకి ఇచ్చిన సిపిఐ గా వ్యతిరేకిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆ స్థలంలో ఒక సాంస్కృతిక ఆడిటోరియాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, ఉన్న జిల్లాలో ఆడిటోరియం నిర్మించడం మీకు చేతకాకపోతే జోలె పట్టుకొని అయినా కళాకారులు ఆడిటోరియాన్ని నిర్మిస్తారని పేర్కొన్నారు. ఒంగోలు అడ్డా ప్రజా ప్రతినిధుల అడ్డా కాదని, ప్రజల అడ్డా అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ప్రతిదానిని ఆదాయ వనరుగా చూడవద్దని హితవు పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ కళలను డబ్బుతో పోల్చవద్దన్నా రు. కళాకారులకు పుట్టినిల్లు అయిన ఒంగోలులో ప్రభుత్వం ఆధీనంలో ఒక ఆడుటోడియం ఉండటం ఎంతో మేలు అన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ మాట్లాడుతూ కళాకారులకు పింఛన్,బస్, రైల్వే పాస్ లతో పాటుగా, పేద కళాకారులకు నివేసిత స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి మునిసిపల్ ఓపెన్ ఆడిటోరియం వరకు కళాకారులు ర్యాలీగా వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బందారు రామారావు, చీమకుర్తి నాగేశ్వరరావు విగ్రహాల వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాకారుల అభ్యుదయ గీతాలు, పద్యాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గద్దెల బాలకోటయ్య, టి అనంతలక్ష్మి, టంగుటూరి ప్రభాకర్, నల్లూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోమాలో ఎలక్ట్రీషియన్ వైద్యానికి భరోసా ఎమ్మెల్యే ఏలూరి చొరవతో రూ.2.32 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ మంజూరు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 25)



ఇంటింటికీ వెలుగునిచ్చే చేతులు నేడు ప్రాణాపాయ స్థితిలో మంచానికి పరిమితమయ్యాయి. రోడ్డు ప్రమాదం ఓ నిరుపేద కుటుంబాన్ని క్షణాల్లో అంధకారంలోకి నెట్టగా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సకాలంలో స్పందించి వారికి ఆశాకిరణంగా నిలిచారు. నాగులపాలెం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మాట్టుపల్లి ప్రతాప్(47) ప్రస్తుతం కోమాలో చికిత్స పొందుతుండగా, ఆయనకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ తరుణంలో ఎమ్మెల్యే వెంటనే రంగంలోకి దిగి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.2,32,645 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ)ను మంజూరు చేయించి, కుటుంబానికి భరోసానిచ్చారు.

ఉపాధి కోసం వెళ్లి.. ప్రాణాపాయంలో ఇళ్ల వద్ద విద్యుత్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే ప్రతాప్, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రతను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెదడుకు అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ వార్త కుటుంబాన్ని కలవరపెట్టింది. రోజువారీ కూలీపైనే ఆధారపడి జీవించే ఆ నిరుపేద కుటుంబానికి లక్షల రూపాయల వైద్య ఖర్చులు భరించడం సాధ్యం కాని పరిస్థితి. ప్రాణం కాపాడుకోవాలంటే డబ్బు కావాలి.. కానీ చేతిలో చిల్లిగవ్వ లేదు అన్న దుస్థితిలో ఆ కుటుంబం కంటతడి పెట్టింది.

### వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏమాత్రం జాప్యం చేయకుండా రంగంలోకి దిగారు. తన క్యాంపు కార్యాలయం ద్వారా వైద్య పత్రాలను సిద్ధం చేయించి, ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రతిపాదన పంపారు. ఫలితంగా అత్యవసర శస్త్రచికిత్స కోసం రూ.2,32,645 విలువైన ఎల్‌వోసీ శరవేగంగా మంజూరైంది. దీంతో ప్రతాప్‌కు తక్షణమే చికిత్స అందించే వెసులుబాటు కలిగింది. పర్చూరు నియోజకవర్గంలో పేదల వైద్య అవసరాలపై ఎమ్మెల్యే చూపుతున్న శ్రద్ధకు ఇది మరో నిదర్శనంగా నిలిచింది.

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం

ఎల్‌వోసీ మంజూరు కావడంతో ప్రతాప్ కుటుంబ సభ్యులు కొంత ఊరట చెందారు. క్లిష్ట పరిస్థితిలో ఎమ్మెల్యే చూపిన మానవత్వాన్ని తలచుకుని వారు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని, పేదల ప్రాణాలు కాపాడేందుకు ఏ క్షణమైనా స్పందిస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతాప్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తన కార్యాలయం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# యాక్సిడెంట్ కేసులో ముద్దాయికి జైలు శిక్ష, జరిమానా

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 25)

రోడ్డు ప్రమాదానికి కారణమైన ముద్దాయికి 14 రోజుల జైలు శిక్ష, రూ.3,000 జరిమానా విధిస్తూ మైదుకూరు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి పసుపులేటి శంకరయ్య తీర్పు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన లాల్ టు బర్మన్ గత నెల 18న చాపాడు మండలం ద్వారకానగరం వద్ద ఎన్‌హెచ్-40 పై తన ట్రిప్పర్ (ఏపి 36యుడి 8633) ను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి హైదరాబాద్‌కు చెందిన మర్రిపల్లి ఆదిత్య కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆదిత్య తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు చాపాడు ఎస్సై చిన్న పెద్దయ్య కేసు నమోదు చేసి, విచారణ అనంతరం సకాలంలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ముద్దాయికి శిక్ష ఖరారు చేశారు.




# వైభవంగా రాజంపేట అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ తుమ్మలపెంట సుబ్బారావుకు 'అవోపా' గౌరవ సలహాదారు పదవి**

**సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి**





(షణ్ముఖ వెలుగు, రాజంపేట, ఆగస్టు 25)

స్థానిక శ్రీ సాయి విద్యాలయ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం 2026-2028 కాల వ్యవధికి గాను రాజంపేట అఖిల భారత ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ తుమ్మలపెంట సుబ్బారావు రాజంపేట అవోపా గౌరవ సలహాదారులుగా ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సెక్రటరీగా ఆర్యవైశ్య సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, రాజంపేట అవోపా గౌరవ సలహాదారు పదవిని కేటాయించడం పట్ల సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కడప జిల్లా అవోపా ప్రెసిడెంట్ శ్రీ గూడూరు హరికృష్ణ గారు నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ సలహాదారులు తుమ్మలపెంట సుబ్బారావు (కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ), పేరకం నరసింహరావు, అధ్యక్షులు శివపురం వినోద్ కుమార్, గొంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి పెసల నరేంద్ర, గౌరవ అధ్యక్షులు మెంటా రంగప్రసాద్, ఉపాధ్యక్షులు కంభం జితేంద్ర, సహ కార్యదర్శులు మాగులూరు విజయ భాస్కర్ గుప్తా, కొంజేటి శివ, ఈసీ మెంబర్లు నిచ్చెనమెట్ల అశోక్, పెండ్యాల ధనుష్, పచ్చిపులుసు రూపేష్‌లు ఎంపికయ్యారు.

### ప్రముఖుల హాజరు, అభినందనలు

కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నూకల చంద్ర మోహన్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గ్రంథే నాగ సత్యనారాయణ గుప్తా, మాజీ అవోపా అధ్యక్షులు కర్నాటకం సుబ్రహ్మణ్యం, ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవోపా సంస్థ సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. గౌరవ సలహాదారుడిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా సెక్రటరీ తుమ్మలపెంట సుబ్బారావు, అలాగే నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ూాూ్రూా సభ్యులు, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళామణులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ యాదవ్ 108వ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)



భారతదేశ ప్రజలకు బిసి రిజర్వేషన్ ఫలాలను వీపీ సింగ్ ప్రభుత్వం ద్వారా అందింపజేసినటువంటి బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ యాదవ్ 108వ జయంతి కార్యక్రమాన్ని మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ నిర్వహిస్తూ ఆగస్టు 25 1918 సంవత్సరంలో జన్మించినటువంటి బీపీ మండల్ 1982వ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీ నాడు పరమపదించారని అన్నారు ఉత్తర బీహార్ లోని మదేపురాకు చెందినటువంటి ఒక ధనిక యాదవ భూస్వామి కుటుంబం నుంచి వచ్చినటువంటి బీపీ మండల్ 1968 లో బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా పని చేశారని ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఆయన మండల కమిషన్కు ప్రసిద్ధి చెందిన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్కు చైర్మన్ గా పని చేశారని అన్నారు ఓబీసీలుగా పిలవబడే భారత జనాభాలోని ఒక విభాగాన్ని సమీకరించింది .భారత రాజకీయ లలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న , అణగారిన వర్గాలకు సంబంధించిన విధానాలపై తీవ్రమైనటువంటి చర్చను వీరిచ్చినటువంటి కమిషన్ రిపోర్టు మొదలుపెట్టింది. మొట్టమొదటిగా 1941 లో 23 ఏళ్ల వయసులో బీపీ మండల్ బీహార్ లోని భాగల్పూర్ జిల్లా పరిషత్తులో సభ్యుడు అవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రారంభమై 1952లో బీహార్ రాష్ట్ర శాసనసభకు జరిగినటువంటి మొదటి సార్వత్రిక ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసి సోషలిస్టు పార్టీకి చెందినటువంటి భూపేంద్ర నారాయణ మండల్ పై మదేపుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికవ్వడం జరిగింది. సోషలిస్టు భావాలను రూపొందించడంలో మరియు మదేపురాను సోషలిజం ప్రచారానికి ఒక ప్రదేశంగా స్థాపించడంలో నారాయణ మండల్ ప్రభావంతమైన వ్యక్తి అయినప్పటికీ కూడా బీపీ మండల ఆయన ఎంతో గౌరవించేవారు బీహార్లోని పామా గ్రామంలో స్థానిక రాజపుత్ర భూత్వాలు ఒక కురుమి గ్రామం పై దాడి చేసినప్పుడు ఇది వెనుకబడిన తరగతుల పౌరులపై పోలీసుల అఘాయిత్యాలకు దారితీసింది బీహార్ అసెంబ్లీ సమావేశాల సమయంలో పోలీసులపై తక్షణ ప్రభుత్వ చర్య మరియు బాధితులకు పరిహారం అందించాలని అభ్యర్థించినందుకు మండల దేశవ్యాప్తంగా వార్తాపత్రికలలో ప్రధాన శీర్షికగా నిలిచారు తన అభ్యర్థన ఉపసంహరించుకోవాలనే ఒత్తిడి కారణంగా అతను ప్రతిపక్ష స్థానానికి వెళ్లి ఆ పోరాటం కోసం పోరాడవలసి వచ్చిందని ఇది అధికార పార్టీని అవమానించిందని అతని చర్యలకు ముగ్ధురు అయినటువంటి రామ్ మనోహర్ లోహియా అతన్ని తన యొక్క సంయుక్త సోషలిస్టు పార్టీకి అధ్యక్షుడిగా నియమించారని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు అనంతరం బీపీ మండల్ సంయుక్త సోషలిస్ట్ పార్టీ టికెట్ పై బీహార్ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర ప్రభుత్వంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖకు అధిపతిగా నియమించబడ్డారని తెలిపారు 1967లో శివశక్తి దళ్ అనే కొత్త పార్టీని స్థాపించాడు 1968 ఫిబ్రవరి నెల ఒకటో తేదీన బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసినటువంటి బిపి మండల్ అటుపిమ్మట దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీల సమస్య మీద కమిషన్ ఏర్పాటు చేసినటువంటి కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా కమిషన్ చైర్మన్ గా పనిచేసి మండల కమిషన్ నివేదికలను వీపీ సింగ్ ప్రభుత్వానికి నివేదించడంతో అనంతరం జరిగిన పరిణామాల్లో 1990 దర్శకంలో బీసీ రిజర్వేషన్ అమలులోకి వచ్చాయని బీపీ మండల్ యాదవ్ యొక్క విశేషమైనటువంటి కృషి వల్ల దేశంలో ఉన్నటువంటి బీసీ లందరూ రిజర్వేషన్లు పొందగలుగుతున్నారని వారిని బీసీలందరూ కూడా బీసీల పితామహుడుగా కొనియాడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇల్లూరి రంగస్వామి గౌడ్ న్యాయవాదులు పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ బాలరాజు యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుండం చర్ల గంగుల ఎల్లయ్య యాదవ్, రాంబాబు ముదిరాజ్, బాలి స్వర్ ముదిరాజ్, నాగం రామకృష్ణ ,వెంకటేష్, నాగేంద్ర, జె లక్ష్మయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## మర్రిపూడి మండల అంగన్వాడి కార్యకర్తలకు ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు

### డిఆర్పీలు అశోక్ కుమార్, ప్రసాద్‌రావు

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 25)







మండల కేంద్రమైన మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు జరిగిన జ్ఞాన జ్యోతి ఆరవ రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారంతో శిక్షణ తరగతులు మోగిశాయని డిఆర్పిలు తెలిపారు. మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రార్థన గీతంతో ప్రారంభించడం జరిగిందని డిఆర్పి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జండర్ మీద శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మరో డిఆర్పి ప్రసాద్‌రావు మాట్లాడుతూ డిజిటల్ కంటెంట్ గురించి వివరించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలతో ఆక్టివిటీస్, రైమ్స్, గేమ్స్, కృత్యాలు, నిర్వహించారు. ఆరు రోజులు శిక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు తమ వద్దకు వచ్చే 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటలతో విద్యను అందించాలని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ ఆరు రోజులు శిక్షణ తరగతుల్లో మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభకు పలు అవార్డులు

### ఎస్ఎస్ఎన్‌లో అభినందన సభ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ఇటీవల జరిగిన మై భారత్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో నషా ముక్తా యువ వికసిత్ భారత్ కార్యక్రమం ఒంగోలు నగరంలోని క్విస్ కళాశాలలో జిల్లా స్థాయి యువ క్రియేటివ్ పోటీలలో ఎన్నో అవార్డులు సాధించినందుకు ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి కళాశాలలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ లో విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభ ను చాటుకొని కళాశాల కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అని, వివిధ విభాగాల్లో ప్రథమ స్థానం పొందిన మా విద్యార్థులు స్టేట్ కి సెలెక్ట్ అవ్వటం చాలా సంతోష దాయకం అని అవార్డులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఘనంగా సత్కరించి, భవిష్యత్ లో కూడా విద్యార్థులు మరిన్ని పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ పోటీలలో డ్యాన్స్ లో (వైష్ణవి గ్రూప్, దుర్గాభవాని గ్రూప్) ప్రథమ, ద్వితీయ స్థానాన్ని, సింగింగ్‌లో (సింధూ గ్రూప్) ప్రథమ స్థానం, సోలో సింగింగ్ (సృజన తార) తృతీయ స్థానం, స్లొగన్స్ రైటింగ్‌లో (సమీరా) తృతీయ స్థానం, నుక్కడ్ నాటక్‌లో (పూజా గ్రూప్) ప్రథమ స్థానం, పెయింటింగ్‌లో (అంజి నాయక్) ద్వితీయ స్థానం, డిబేటింగ్‌లో (కరుణ) తృతీయ స్థానం, స్లామ్ పోయెట్రీలో (సమీరా) ప్రథమ స్థానం, రీల్, షార్ట్ ఫిలింలో (లక్ష్మీకాంత్ గ్రూప్) తృతీయ స్థానం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు టి రాజేంద్రబాబు, బి శ్యామల, వి సౌజన్య, డి హనుమారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, కే రాజకుమార్, నటరాజ్, నారాయణ రావు, సతీష్ పాల్గొన్నారు.

# గోగులదిన్నె పునరావాస కాలనీని పరిశీలించిన జలవనరుల శాఖ మంత్రి





**చారిత్రాత్మక వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా**
**కరువు ప్రాంతాలకు కృష్ణమ్మ పరవళ్లు**
**ఎల్నినో వర్షాభావ పరిస్థితుల్లోనూ కరువు, ఫ్లోరైడ్ బాధితుల కోసం**
**11.70 టీఎంసీల నీటి విడుదల**
**రెండు సంవత్సరాల వ్యవధిలోనే**
**రికార్డు స్థాయిలో లైనింగ్, బెంచింగ్, హెడ్ వర్క్స్ పూర్తి**
**40 రోజుల్లోనే నిర్వాసితులకు రూ.768 కోట్ల నిధులు**
**విడుదల చేసి అకౌంట్లలో జమ చేసిన కూటమి ప్రభుత్వం**
**4.47 లక్షల ఎకరాలకు సాగునీరు,**
**23 లక్షల మందికి తాగునీరు అందించడమే లక్ష్యం**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 25)

రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు నేడు మార్కాపురం జిల్లా కలెక్టరేట్ సమీపంలోని గోగులదిన్నె పునరావాస కాలనీని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పునరావాస కాలనీలో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దశాబ్దాల కల నెరవేరుస్తూ, వర్షాభావ, ఫ్లోరైడ్ పీడిత ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చే చారిత్రాత్మక పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ (ఫేజ్ 1) ను ఆగస్టు 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమృత హస్తాల మీదుగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నామని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయానికి శ్రీశైలం రిజర్వాయర్‌కు 2,000 టీఎంసీల మేర వరద నీరు వచ్చిందని, ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కేవలం 206 టీఎంసీల నీరు మాత్రమే వచ్చి చేరిన పరిస్థితుల్లో కూడా తీవ్ర క్షామం మరియు ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతున్న కరువు ప్రాంత ప్రజల తాగు, సాగు నీటి అవసరాల దృష్ట్యా ప్రస్తుతానికి వెలిగొండ ప్రాజెక్టు ద్వారా 11.70 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.

**రెండు సంవత్సరాల్లోనే అపూర్వ పురోగతి**

**నిర్వాసితుల సంక్షేమానికి ప్రాధాన్యం**

1996లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు, 2024లో కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన నాటి నుండి వేగవంతమైందని పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే టన్నెల్స్ లైనింగ్, బెంచింగ్, హెడ్ వర్క్స్, ఫీడర్ కెనాళ్ల పనులను సమర్థవంతంగా పూర్తి చేశామని తెలియజేశారు. నీటిని విడుదల చేయడానికి ముందే నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని క్లియర్ చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిమితులు ఎదురవుతున్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 40 రోజులలోనే నిర్వాసితుల కోసం రూ. 768 కోట్ల నిధులను రికార్డు స్థాయిలో విడుదల చేసి బాధితులకు అందజేసిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితుల సంక్షేమానికి కట్టుబడి, పూర్తి న్యాయం చేస్తోందని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టు 4,47,000 ఎకరాలకు సాగునీరు అందించడం, 23 లక్షల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేయనుందని తెలిపారు. నిర్వాసిత కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, మోడల్ స్కూల్ భవనాలు (ప్రస్తుతం మార్కాపురం కలెక్టరేట్‌గా సేవలు అందిస్తున్న భవనంతో సహా), రామాలయం, పీర్ల చావడి, కమ్యూనిటీ హాళ్లు మరియు పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. 11 ముంపు గ్రామాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, న్యూ హౌసెస్, నేమ్ మిస్‌మాచ్, సోషియో-ఎకనామిక్ సర్వే సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్వాసితులందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ సొంత ఇళ్లను, భూములను, ఆస్తులను త్యాగం చేసిన నిర్వాసితుల త్యాగం అమూల్యమైనదని కీర్తించారు. సొంత ఊరి జ్ఞాపకాలను వదులుకోవడం బాధాకరమైనప్పటికీ, లక్షలాది మంది ప్రజల తాగు, సాగు నీటి కోసం త్యాగం చేసిన నిర్వాసితులందరికీ ప్రభుత్వం తరపున పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేయడం జరిగిందని తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లే, 2026 ఆగస్టు చివరలో వెలిగొండ ఫేజ్-1ను అధిగమించి చారిత్రాత్మకంగా జాతికి అంకితం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మార్కాపురం జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్వాసిత కుటుంబాలు కొత్త ఇళ్లలో పూర్తి స్థాయిలో స్థిరపడే వరకు కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సంపూర్ణ అండగా ఉంటారని ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, మార్కాపురం జిల్లా డిఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఎంఐజీ లేఅవుట్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 25)

కందుకూరు పట్టణంలో నుడా ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంఐజీ లేఅవుట్ అభివృద్ధి పనులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. విశాలంగా నిర్మిస్తున్న రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ కే అనూష, డిఈ గణపతి, ఇతర అధికారులు, పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. 290 ప్లాట్లుగా విభజించిన లేఅవుట్‌లలో మౌలిక వసతుల కోసం మొదటి విడతగా రూ.9 కోట్ల రూపాయలు మంజూరు కాగా, పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల్లో రాజీ పడకుండా, నాణ్యతగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు ముగిసిన వెంటనే లేఅవుట్ చుట్టూ ప్రహరీ నిర్మాణాన్ని కూడా ప్రారంభించాలని సూచించారు. గత ప్రభుత్వంలో లేఅవుట్ ను నిర్లక్ష్యంగా వదిలేశారని, కూటమి ప్రభుత్వంలో లేఅవుట్ కు తిరిగి ప్రాణం పోశామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. సదరు స్థలాన్ని 22ఏ నుంచి తప్పించి, మోడల్ లేఅవుట్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రూరల్ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, కాంట్రాక్టర్ చల్లా నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గడ్డం మాలకొండయ్య, పువ్వాడి కోటయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, పొడపాటి మాధవ, కూనం నరేంద్ర, ముచ్చు వేణు, యర్రా ముసలయ్య, పులి నాగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

# ఆధార్ సేవలను వేగవంతం చేయాలి

### డిఎల్ఏఎంసి సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
### బయోమెట్రిక్ నవీకరణ, చిన్నారుల ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి
### ప్రతి మండలంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 25)

జిల్లాలో ఆధార్ నమోదు, వివరాల నవీకరణ ప్రక్రియలను మరింత వేగవంతం చేసి పెండింగ్‌ను తగ్గించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వర్చువల్ గా హైదరాబాద్ ఆధార్ రీజనల్ కార్యాలయం నుండి అసిస్టెంట్ మేనేజర్ జావీద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా 0–5 ఏళ్ల చిన్నారుల ఆధార్ నమోదు, 5–15 ఏళ్లు, 15 ఏళ్లు పైబడిన వారి తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులందరికీ ఆధార్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 206 ఆధార్ కిట్లు పనిచేస్తుండగా, గత 30 రోజుల్లో 29,299 నమోదు, నవీకరణలావాదేవీలు నమోదైనట్లు తెలిపారు. ప్రతి మండలాన్ని కవర్ చేసేలా క్రియాశీల ఆధార్ కేంద్రాలను అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనపు కిట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 5-15 ఏళ్ల వారికి 37,627, పదిహేనేళ్ళ పైబడిన వారికి 21,865 నమోదులకు కలిపి మొత్తం 59,492 తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణలు పెండింగ్‌లో ఉన్నాయని రికార్డుల ద్వారా తెలుస్తోందన్నారు. అయితే.. ఈ పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు పాఠశాలలు, అంగన్‌వాడీలను కేంద్రాలుగా చేసుకుని శిబిరాలు నిర్వహించాలని, నవీకరణ చేయించుకోని వారిని సచివాలయాల ద్వారా గుర్తించి సమీప ఆధార్ కేంద్రాలకు తరలించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, తపాలా శాఖ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని మొబైల్ పరికరాల ద్వారా ఇంటింటికీ లేదా శిబిరాల ద్వారా మొబైల్ ఆధార్ నవీకరణ సేవలను విస్తరించాలని సూచించారు. ఆధార్ నవీకరణకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని పేర్కొన్నారు.

**తప్పుడు ధ్రువపత్రాలపై అప్రమత్తంగా ఉండాలి**

ఆధార్ నమోదు, నవీకరణలో తప్పుడు లేదా ద్వంద్వ ధ్రువపత్రాల వినియోగాన్ని అరికట్టేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ద్వంద్వ జనన ధ్రువపత్రాలు, ద్వంద్వ పదో తరగతి మార్కుల జాబితాలు, గడువు తర్వాత జారీ చేస్తున్న మాన్యువల్ నివాస ధ్రువపత్రాల అంశాలపై సమగ్ర పరిశీలన, ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ఆధార్ నవీకరణపై అవగాహన పెంచేందుకు జిల్లా అధికారిక సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగించాలని, ఆధార్ నవీకరణ అవసరమైన వారంతా సమీప కేంద్రాలు, ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్జీ, ఎస్డిఓ డి. ప్రతాప్ రెడ్డి, సిఎస్‌సి డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్. సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పిడి పి. రామాదేవి, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ జి. రాజేష్, విద్యా శాఖ డిఈఓ (ఎస్ఈ) డా. షేక్ షంషుద్దీన్, డిఎంహెచ్ఓ డిఐఓ ఇన్‌చార్జ్ డాక్టర్ జె ప్రవీణ్ కుమార్, లీడ్ బ్యాంక్ ఎల్‌డిఎం ఇంచార్జి ఏ పుష్పవాణి, పోలీసు ఇన్స్పెక్టర్ జి ఇదుర్ బాషా సంబందిత కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు
## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
## రెవెన్యూ సేవల్లో 12 ప్రమాణికాల్లో పురోగతిపై సమీక్ష




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 25)

ప్రజలకు రెవెన్యూ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలు, సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించి 12 ప్రధాన ప్రమాణికాల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ డాక్టర్ నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, డిఆర్వో మల్లికార్జునుడు హాజరయ్యారు. ఈ సమీక్షలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, పునఃసర్వే, ప్రజా ఫిర్యాదులు, 22ఏ కేసులు, భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు, భూముల బదలాయింపులు, జెడ్‌హెచ్‌డీసీ భూములు, రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను కేవలం పరిష్కరించినట్లు నమోదు చేయకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. 22-ఏ జాబితాలో తప్పుగా నమోదైన భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే తప్పు నమోదుల తొలగింపుతో వచ్చిన ఫిర్యాదులపై దశల వారీగా భూ పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ ప్రక్రియను ఇంకా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పునఃసర్వేకు అనుకూలమైన గ్రామాల్లో ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ దశలను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు ప్రతిపాదనలను సకాలంలో పూర్తి చేసి ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ, వారసత్వ మార్పులు, ఉపవిభజనలు, డిజిటల్ సంతకాల ప్రక్రియలను వేగవంతం చేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వస్తున్న ప్రజల స్పందనలను పరిశీలించి లోపాలను సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెలా రెవెన్యూ సేవల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని, తదుపరి సమావేశం నాటికి స్పష్టమైన పురోగతి కనిపించాలని అధికారులకు సూచించారు. అన్ని రెవెన్యూ సేవల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన సేవలు నిర్ణీత సమయంలో అందేలా సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తదుపరి నెలవారీ సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళీ, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్యలతో పాటు ఆయా రెవెన్యూ డివిజన్లలోని మండల తహసీల్దార్లు, డిటీలు, సంబందిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 28న ఒంగోలులో రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన

**చదలవాడలో రూపుదిద్దుకోనున్న అంతర్జాతీయ 'రాడిసన్ హోటల్' కు శంకుస్థాపన**

**స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఎమ్మెల్సీ రాజు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి రాజా బాబు**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 28వ తేదీన ఒంగోలు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామం వద్ద అంతర్జాతీయ స్థాయిలో నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక 'రాడిసన్ హోటల్' శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో మంగళవారం నాడు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను, హోటల్ నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఎమ్మెల్సీ రాజు, ప్రముఖ జనసేన నాయకులు కంది రవిశంకర్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజా బాబు మాట్లాడుతూ హోటల్ 'రాడిసన్' ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. దీనివల్ల ఒంగోలు, దాని చుట్టుపక్కల ప్రాంతాల యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయనీ ఆయన చెప్పారు. అలాగే ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకుంటాయన్నారు. మంత్రి పర్యటన నిమిత్తం చేపడుతున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, నాగులుప్పలపాడు తహసీల్దార్ ప్రవీణ్, ఇతర స్థానిక అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 25)

ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ బి వినోద్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డులతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాట్లను కూడా పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.